క్లుప్తంగా

సీబీఐటీలో అవగాహన సదస్సు

చాపాడు : సీబీఐటీ కళాశాలలో గురువారం బీటెక్ సెకండియర్ ఈఈఈ, ఈసీఈ విద్యార్థులకు ఎనర్జీ సిస్టం అండ్ సస్టైనబిలిటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా కెనడా వంటారియోటెక్ ఇంజనీరింగ్ అండ్ అప్‌లెడ్ సైన్స్ ప్రొఫెసర్ డా.బీవీ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ విద్యార్థులు ఎందులోనైనా స్థిరత్వం కలిగి ఉండాలన్నారు. గాలి, నీరు, సోలార్‌ల ద్వారా కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఉమ్మడి ఉత్పత్తి-స్థిరత్వంపై అవగాహన కల్పించారు. తమ కళాశాల విద్యార్థులకు శక్తి వనరుల ఉపయోగం , స్థిరత్వంపై అవగాహన కల్పించటం పట్ల కాలేజీ ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి, డైరెక్టర్ ప్రసన్న వెంకటేషన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

మండల వీఆర్‌ఏల సంఘం ఎన్నిక

రాజుపాళెం : రాజుపాళెం మండలం రెవెన్యూ జేఏసీ వీఆర్‌ఏల సంఘం అధ్యక్షునిగా జె.జయపాల్, ఉపాధ్యక్షునిగా సూర్య నారాయణలను ఎన్నుకున్నారు. రాజుపాళెంలో గురువారం వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు ఈ కమిటీని తీర్మానించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కె.చిన్ని సుబ్బరాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.ఖలీల్, ట్రెజరర్‌గా షేక్ మహబూబ్ బాషాల ఎన్నికైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

నేడు బూదవాడలో రెవెన్యూ గ్రామ సభ

బ్రహ్మంగారిమఠం : రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఉదయం 10 గంటలకు డి.నేలటూరు పంచాయతీ బూదవాడ గ్రామ సచివాలయంలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు డీటీ జాన్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా బద్వేల్ ఆర్డీఓ ఆవుల వెంకటరమణ హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలో భూ సమస్యలు అధికంగా ఉండడంతో 20 గ్రామాల్లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డీటీ చెప్పారు. రైతులు భూసమస్యలకు సంబంధించి వినతిపత్రాలు ఇస్తే అవి రికార్డు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

టేకూరుపేట పీహెచ్‌సీ తనిఖీ

పోరుమామిళ్ల : టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం పంచాయతీరాజ్, రూరల్‌డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి తనిఖీ చేసి ఆసుపత్రిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఆరోపణలు రాకుండా, విధి నిర్వహణలో లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. సిబ్బంది సకాలంలో విధులకు రావాలన్నారు. సర్పంచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్టీసీ డీఎం

బద్వేలు అర్బన్ : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు పీఆర్సీని అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగులు, కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని ఆర్టీసీ డీఎం జె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక డిపో ఆవరణలో కార్మికులు, ఉద్యోగులతో కలిసి థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచి పీఎఫ్ హయ్యర్ ఆప్షన్ ద్వారా అధిక పెన్షన్ వర్తింపజేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎస్టీఐ వి.ఎస్.నాయక్, గ్యారేజీ ఎంఎఫ్ శివప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలంటూ రైతుల ధర్నా

మైదుకూరు : నెల్లూరు - బళ్లారి జాతీయ రహదారికి మైదుకూరు ప్రాంతంలో నిర్మిస్తున్న బైపాస్ కోసం సేకరించిన భూములకు పరిహారం చెల్లించాలని కోరుతూ గురువారం బాధిత రైతులు పొలాల వద్దే ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారికి మైదుకూరు - ప్రొద్దుటూరు రహదారి నుంచి మైదుకూరు - బద్వేలు రహదారికి బైపాస్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇందు కోసం మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులో సర్వే నంబర్ 1028/2లో పది మంది రైతులకు చెందిన మూడు ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. బాధిత రైతులు 1971, 1976 ప్రాంతంలో పుష్పగిరి ఆలయానికి చెందిన భూములను వేలంపాటలో కొనుగోలు చేశారు. బైపాస్ కోసం అధికారులు సేకరించిన భూములు అందులోనివే. పరిహారం చెల్లించేందుకు, కొనుగోలుకు సంబంధించి పలు ధ్రువపత్రాలతోపాటు దేవాదాయశాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకుని రావాల్సిందిగా అధికారులు తమను వేధిస్తున్నారన్నారు. సేకరించిన పొలంలో పనులు నిర్వహించకుండా బుధవారం అడ్డుకున్న రైతులు, గురువారం పొలం వద్దే ధర్నాకు దిగారు. పరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరారు.

ప్రొద్దుటూరులో అభివృద్ధి పనులు ప్రారంభం



అమృత్ నీటి సరఫరా పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తానేటి వనిత



మున్సిపల్ గాంధీపార్కును ప్రారంభిస్తున్న హోం మంత్రి తానేటి వనిత



స్మార్ట్ స్ట్రీట్ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే రాచమల్లు



రాచమల్లు వారి రాజన్న భోజనం క్యాంటిన్‌లో భోజనం వడ్డిస్తున్న మంత్రులు తానేటి వనిత, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు / ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. రూ.151.38 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన అమృత్ తాగునీటి పథకం ప్రారంభించారు. అలాగే, రూ.1.05 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్, రూ.4.06 కోట్లతో నిర్మించిన మున్సిపల్ గాంధీ పార్కును ప్రారంభించారు. అలాగే రూ.కోటి 83 లక్షలతో మైదుకూరు రోడ్డులో నిర్మించనున్న స్మార్ట్ స్ట్రీట్ పనులకు మంత్రులు భూమి పూజ చేశారు. వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఏర్పాటు చేసిన రాచమల్లు వారి రాజన్న భోజన శాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, రాజుపాళెం ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎస్‌ఏ నారాయణరెడ్డి, జెడ్పీటీసీలు సలోమి, అంజనీకుమారి, ప్రొద్దుటూరు ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, పద్మశాలీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, ఏపీపీఎస్‌సీ మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ మెంబర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశ్వరరెడ్డి, వార్డు కౌన్సిలర్ వై.జయంతి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, ఇర్ఫాన్ బాషా, కమాల్, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రొద్దుటూరు, రాజుపాళెం మండల కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, తొగటవీరక్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఇంజనీర్ సాయికృష్ణ, డీఈలు దస్తగిరి, వెంకటరమణ, ఏఈలు దస్తగిరిరెడ్డి, ఉమామహేశ్వరి, ఏసీపీ మునిరత్నం, ఆయా వార్డు సచివాలయాల ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరకాల స్వప్నం..

■ ప్రొద్దుటూరు ప్రజల చిరకాల స్వప్నమైన అమృత్ నీటి సరఫరా పథకాన్ని హోంశాఖ మంత్రి తానేటి వనిత ప్రారంభించారు. ప్రొద్దుటూరులోని ఆర్ట్స్‌కాలేజీ మైదానంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ వద్ద అమృత్ నీటి సరఫరా పథకాన్ని హోం మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. ముందుగా పథకం శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యే తర్వాత పక్కనే ఏర్పాటు చేసిన నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు గురించి అధికారులు, మంత్రులకు వివరించారు.

మంత్రుల చేతుల మీదుగా మున్సిపల్ గాంధీ పార్కు ప్రారంభం

సుమారు రూ. 4.06 కోట్ల వ్యయంతో అధునాతన హంగులతో అభివృద్ధి చేసిన మున్సిపల్ గాంధీ పార్కును హోం మంత్రి వనిత, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌లు ప్రారంభించారు. పార్కు మధ్యలో, ప్రధాన ద్వారం ఎదురుగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ భారీ విగ్రహాన్ని మంత్రులు పరిశీలించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను పరిశీలించిన అనంతరం మంత్రులు, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు గ్రూప్ ఫోటో దిగారు.

ఆకట్టుకున్న చిత్రాలు..

ఓపెన్ ఎయిర్ థియేటర్ బయట గోడలకు వేసిన పెయింటింగ్స్‌ను మంత్రులు ఆసక్తిగా పరిశీలించారు. జిల్లా గొప్పతనాన్ని చాటి చెప్పే గండికోట, ప్రొద్దుటూరులోని శ్రీముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయం, రామేశ్వరం, కడప అమీన్‌పీర్ దర్గా, కలసపాడు చర్చి, పెన్నా నదిల పెయింటింగ్‌ల గురించి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హోంమంత్రికి వివరించారు. పార్కులోని జిమ్‌ను మంత్రి పరిశీలించారు.

సహకరించిన ప్రకృతి

ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో గురువారం రాచమల్లు వారి రాజన్న భోజనం వద్ద రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బహిరంగ సభ నిర్వహించారు. బుధవారం నుంచి వర్షం పడుతూనే ఉంది. మరో వైపు 10వేల మందితో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం కూడా వర్షం పడింది. సభ ప్రారంభమయ్యే సమయం నుంచి సాయంత్రం వరకు వర్షం పడకపోగా సాయంత్రం 5 గంటలకు మళ్లీ వర్షం పడింది. ప్రకృతి మనకు అనుకూలంగా ఉండటంతోనే చల్లటి వాతావరణంలో బహిరంగ సభ జరగడం పట్ల ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు సభ జరిగింది.



మంత్రులు, ఎమ్మెల్యే రాచమల్లుతో గ్రూప్ ఫోటో దిగిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

చాపాడు : పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దగురువళూరు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి గడపకు వస్తున్న ఎమ్మెల్యే ఎక్కడైనా ఎలాంటి సమస్యలు ఉంటే తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఎంపీపీ లక్షుమయ్య, గ్రామ సర్పంచ్ రాజేష్‌రెడ్డి, ఎంపీటీసీ పార్వతమ్మ, ఎంపీడీఓ రాధాకృష్ణవేణి 403 మందికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : జగనన్న సురక్ష ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ కార్యాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ నజీర్ అహ్మద్‌తో కలసి ప్రజలకు వివిధ రకాల 254 సర్టిఫికెట్‌లను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు భాగ్యమ్మ, శ్రీనివాసులు, సెక్రటరి సునీత తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాజుపాళెం : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ సయ్యదున్నీసా అన్నారు. మండలంలోని టంగుటూరు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి రుసుము లేకుండా 11 రకాల సర్టిఫికెట్లను అందిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్ ఇందిరా రాణి మాట్లాడారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకుడు ముడియం గౌతం రెడ్డి, సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా వెంకటసుబ్బారెడ్డి,



పోరుమామిళ్ల : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నాగార్జునరెడ్డి

సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ బాబు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఏపీయం జయరాజ్, ఈఓపీఆర్డీ ఆలీఖాన్‌లు లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

బద్వేలులో..

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, రామాంజనేయనగర్ సచివాలయాలకు సంబంధించి గురువారం మున్సిపల్ కార్యాలయ సభా భవనంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కరిముల్లా, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు శంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, డీఈ సుమన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు లీలావతి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అట్లూరులో..

అట్లూరు : మండలంలోని ముత్తుకూరు సచివాలయ ఆవరణలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యాక్రమంలో మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనరు మణ్యం గంగిరెడ్డిలు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, సర్పంచు పద్మకుమారి, వేమలూరు ఉపసర్పంచు మునెయ్య, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నటలు బ్రహ్మానందరెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య, తహసీల్దారు శ్రీవాణి, ఎంపీడీఓ సుజాతమ్మ, వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య, ఏఈలు సత్యభాబు, విజయ్‌కుమార్, ఏపీఓ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : గానుగపెంటలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి రాష్ట్ర సలహాదారు నాగార్జున రెడ్డి పాల్గొని 150 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ వస్తేనే సంక్షేమ పథకాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు సీఎం బాషా, సచివాలయాల కన్వీనర్ కల్లూరు రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు చవ్వా వెంగలరెడ్డి, సర్పంచులు వీరభద్రుడు, బాలయ్య, వైఎస్సార్‌సీపీ పంచాయతీ నాయకులు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బి.కోడూరులో..

బి.కోడూరు : మండలంలోని ప్రభలవీడు సచివాలయ ఆవరణలో సర్పంచ్ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ రమణయ్య అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం 244 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ వెంకటసాయి (వేద), మండల సచివాలయాల కన్వీనర్ నరసింహారెడ్డి, మేకవారిపల్లె సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దువ్వూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చింతకుంటలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న రఘురామిరెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల వద్ద ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకుంట సచివాలయం-1 పరిధిలోని సంక్షేమ పథకాల ద్వారా 4,223 మంది లబ్ధిదారులకు రూ.14,11,01,691 నేరుగా వారి ఖాతాలకు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం జమ చేసిందని వివరించారు. రైతు భరోసా, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకాల ద్వారా 904 మంది రైతుల ఖాతాలకు రూ.2,41,20,035 ప్రభుత్వం అందజేసిందన్నారు. చింతకుంట గ్రామంలో రూ.8,61,54,000తో సచివాలయ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, గృహ నిర్మాణాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు వంటి అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.2.50 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలో పనులు పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లింలకు త్వరలో షాదీఖానాను రూ.1.50 కోట్లతో



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

నిర్మిస్తామని చెప్పారు. చింతకుంట గ్రామానికి సంబంధించి ఇంత వరకు సంక్షేమం, అభివృద్ధికి రూ.25,13,75,726 ఖర్చు చేశామన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మళ్లీ జగనన్నను సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో మైదుకూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, ఎంపీడీఓ జగదీశ్వర రెడ్డి, తహసీల్దార్ రమకుమారి, ఇన్‌చార్జి సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీలు ప్రతాప్‌రెడ్డి, ఖాదర్ బాషా, మండల కోఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు వీరశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ మేలు చేయాలన్నదే సీఎం లక్ష్యం

బద్వేలు అర్బన్ : అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ తెలిపారు. మండల పరిధిలోని అనంతరాజుపురం పంచాయతీ లక్ష్మీపాలెం సచివాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ఆమె ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగమ్మ, ఉప సర్పంచ్ కుప్పాలరమణ, ఎంపీటీసీ గానుగపెంట మంజులప్రసాద్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, వార్డు మెంబర్లు మాచయ్య, వీరయ్య, పెంచలయ్య, తహసీల్దారు మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

కులం, మతం, పార్టీ చూడకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీ వెంకటశెట్టిపల్లె గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య



లబ్ధిదారులకు ధృవీకరణ ప్రతాలను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

క్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వార్డులోని ప్రతి గడపను సందర్శించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మేనిఫెస్టోను ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి అందులో పొందుపరిచిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బిజివేముల లక్ష్మీదేవి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వి.చిన్న పోలిరెడ్డి, సర్పంచ్ బి.గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, మండల నాయకులు సోమశేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, డాక్టర్ రాజగోపాల్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పంట నమోదు జాగ్రత్తగా చేయాలి

ప్రొద్దుటూరు : రైతులు సాగు చేసిన పంటను వ్యవసాయాధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని ఉద్యాన శాఖసలహాదారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరులో గురువారం డివిజనల్ స్థాయి పంట నమోదుపై సహాయ వ్యవసాయ సంచాలకులు పి.సురేష్‌రెడ్డి అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబటూరు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలుకు, పంట రుణాలకు, ఇన్సూరెన్స్‌కు ఇలా అన్ని పథకాలకు పంట నమోదు అవసరమన్నారు. రైతులు సాగు చేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఏడీఏ సురేష్‌రెడ్డి జియో కోఆర్డినేట్స్, సర్వేనంబర్ల విభజన, రెవెన్యూ గ్రామాల మ్యాపింగ్ గురించి వివరించారు. ప్రొద్దుటూరు ఏఓ శివశంకర్‌రెడ్డి, పెద్దముడియం మండల ఏఓ పి.అరుణ, చెన్నమరాజుపల్లె వీఏఏ, మాస్టర్ ట్రైనర్ చిట్టి బాబు పంట నమోదు ఎలా చేయాలి, మొబైల్ అప్లికేషన్‌లో గ్రామాధికారులు చేయాల్సిన అంశాలను, ఖరీఫ్ 2023 పంట నమోదు యాప్‌లో తీసుకొచ్చిన కొత్త ఫీచర్స్‌ను వివరించారు. కార్యక్రమంలో డివిజన్‌లో వ్యవసాయాధికారులు, వీఏఏలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్ రెడ్డి

ఈ-క్రాప్‌ను కట్టుదిట్టంగా చేపట్టండి

మైదుకూరు : ఖరీఫ్‌లో రైతుల సాగు చేసిన పంటల నమోదును ఈ-క్రాప్‌లో కట్టుదిట్టంగా చేయాలని మైదుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ఎం.కృష్ణమూర్తి తెలిపారు. ఈ-క్రాప్ నిర్వహణపై గురువారం స్థానిక సీఎల్ఆర్సీ కేంద్రంలో సబ్ డివిజన్‌లోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యానశాఖ అధికారులు, సహాయ గణాంక అధికారులు, రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు ఏడీఏ మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో ఈ-క్రాప్‌నమోదు సర్వే నంబర్లతో సహా నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఎటువంటి పొరపాట్లు చేయకూడదని పొరపాట్లు జరిగితే, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వినతి

ప్రొద్దుటూరు : పట్టణానికి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు గురువారం వచ్చిన మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తమ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. మంత్రి వెంట రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 40వేల మంది మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కోవిడ్ కార్మికులను ఆప్కోస్‌లో చేర్చి వారికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు.

ఘనంగా వరుణ యాగం

ప్రొద్దుటూరు : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వరుణ యాగం నిర్వహించారు. వేకువజామున అగస్త్యేశ్వరస్వామికి రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి శాకాంబరిదేవి అలంకారం చేశారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, వరుణ హోమాలను నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగా పండాలని ఎమ్మెల్యే పూర్ణాహుతి సమర్పించారు.

మేలుజాతి పశువులతో అధిక ఆదాయం

కలసపాడు : పాడిరైతులు మేలుజాతి పశువులను ఎంచుకుని పోషించుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని డీఎల్‌డీఏ చైర్మన్ రొండామాధవరెడ్డి, పశువైద్యశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్ శారదమ్మలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని శంఖవరంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. లేగదూడలకు నట్టల నివారణ మందు, పెయ్యదూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాక్సిన్, చెవిపోగు, బలవర్ధక టానిక్‌లు అందజేశారు. ఈ ప్రదర్శనలో మేలుజాతి లక్షణాలు కలిగిన దూడలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక ఉప సంచాలకులు డాక్టర్ వెంకటరమణయ్య, డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ జీ.రమేష్, సహాయ సంచాలకులు డాక్టర్ కె.చంద్రశేఖర్, సర్పంచ్ రాధాదేవి, పశువైద్యాధికారులు వెంకటేశ్వర్‌రావు, చెన్నారెడ్డి, శివశ్రీనివాసులరెడ్డి, గోపాలమిత్రలు, ఏహెచ్‌ఏలు, పాడిరైతులు పాల్గొన్నారు.

మా ప్రభుత్వంలోనే అభివృద్ధి

రాజుపాళెం : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాకనే టంగుటూరు గ్రామంలో అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముడియం గౌతం రెడ్డి, సచివాలయాల కన్వీనర్ వెలవలి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆ గ్రామంలో సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోనా వెంకటసుబ్బారెడ్డి స్వగృహంలో వారు గురువారం విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల కిందట టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి బస్సుయాత్రలో గ్రామాల గురించి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం పద్ధతి కాదన్నారు. రోడ్లు లేవని, సొంత నిధులతో రోడ్లు వేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014 నుంచి 2019 వరకు మీ ప్రభుత్వ హయాంలో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే 2019 నుంచి ఇప్పటి వరకు ఏఏ గ్రామంలో ఎంత అభివృద్ధి జరిగిందో చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మా గ్రామంలోనే ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి మూడురోజుల్లోనే ఎమ్మెల్యే రాచమల్లు రూ.7 లక్షలు సొంత నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. మా ఎమ్మెల్యేను విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, సర్పంచ్ బాబు, రఘునాథరెడ్డి, నరసింహారెడ్డి, పట్టబి సీతారామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు పెంచాలి

గోపవరం : ఖరీఫ్ సీజన్‌లో చిరుధాన్యాల పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారి అరవిందనాయక్ పేర్కొన్నారు. గురువారం గోపవరం రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులతో చిరుధాన్యాల సాగుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో చిరుధాన్యాల పంటల విస్తీర్ణం పెంచాలని, అందుకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన చిరుధాన్యాల మినీకిట్లు కంది, కొర్రలు ఇవ్వడం జరిగిందన్నారు. చిరుధాన్యాలు అధిక శాతం పండించి వాటిని తినడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధికమించవచ్చని అవగాహన కల్పించారు. అలాగే చిరుధాన్యాల పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని, ఆ ప్రకారం రైతుల నుండి చిరుధాన్యాల పంటలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.